01ATP21_01ATP21.qxd 21-01-2023 PM 10:25 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 22 జనవరి 2023 పేజీలు : 04

కేంద్ర పథకాలకు పేర్లు మార్చి అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి దేవాన్స్ చౌహాన్

పుట్టపర్తిటౌన్, జనవరి 21, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు పేర్లు మార్చి వైకాపా ప్రభుత్వం తమ సొంత పథకాలుగా అమలు చేస్తున్నదని కేంద్ర సమాచార శాఖ సహాయ మంత్రి దేవాన్స్ చౌహాన్ పేర్కొన్నారు. శనివారం శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో సాయి అరామం నందు శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు వజ్రభాస్కర్ రెడ్డి, అధ్యక్షతన పార్లమెంట్ ప్రవాస్ యోజన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ఎంతవరకు జిల్లాలో అమలు అవుతున్నాయో తెలుసుకోవాలని కేంద్ర ప్రభుత్వం హిందూపురం పార్లమెంట్‌కు ఇన్‌చార్జ్‌గా తనను నియమించిందన్నారు. కలెక్టర్‌తో ప్రతినెలా సమీక్షా సమావేశం నిర్వహించి పథకాల అమలుతీరుపై సమీక్ష చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి సునీల్ దేవదాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రమౌళి, ఎస్‌సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు దేవానంద్, ప్రవాస్ యోజన జిల్లా కన్వీనర్ పార్థసారథి, ఉత్తమ్ రెడ్డి, జిఎం శేఖర్, వమిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుమతి సురాతని, జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్, జిఆల్ల మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్, కొండమరాజు, హరికృష్ణగౌడ్, బాగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వత్థం బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

- నేడు మొదటి వారం బ్రహ్మోత్సవాలు

ముఖద్వారం ఏర్పాటు చేసిన దృశ్యం

శ్రీఅశ్వత్థనారాయణస్వామి మూలవిరాట్టు
శ్రీచక్రభీమలింగేశ్వరస్వామి మూలవిరాట్టు →

పెద్దపప్పూరు, జనవరి 21 ప్రభాతవార్త

మండలంలోని శ్రీఅశ్వత్థనారాయణస్వామి బ్రహోత్సవాలకు అధికారులు ఆలయంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ముఖ్యంగా అశ్వత్థనారాయణస్వామి కట్టపై స్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. శ్రీచక్రభీమలింగేశ్వరస్వామి ఆలయం వరకు విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లను ఏర్పాటు చేశారు. ఎండ వేడిమి లేకుండా చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. పుణ్యస్నానాలు కోసం స్నాన ఘట్టాలను, తాగునీటి కోసం ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేశారు. శ్రీదేవి, భూదేవి సమేత అశ్వత్థనారాయణస్వామి, పార్వతి శ్రీచక్రభీమలింగేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక అలంకరణలో దర్శనమివ్వనున్నారు. నేటి నుండి 5 వారాల పాటు ప్రతి ఆదివారం బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ముఖ్యంగా మూడవవారం తిరుణాలకు లక్షలాది మంది భక్తులు తరలిరానున్నారు. ఇందుకోసం ఆర్టీసి అధికారులు తాడిపత్రి నుండి బస్సు సర్వీసులు నడపనున్నారు.

పెద్దఎత్తున పోలీసుబందోబస్తుతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డిఎస్‌పి విఎన్‌కె చైతన్య ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించనున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా మండల ప్రధాన రహదారులన్నీ మరమ్మతులు నిర్వహించి రోడ్డుకు ఇరువైపులా వున్న ముళ్లకంపలు తొలగించారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు

- టిడిపి నేతలు పల్లె రఘునాథరెడ్డి, బికె.పార్థసారథి, ఉమా మహేష్, ఎంఎస్.రాజు, శ్రీధర్‌చౌదరి

మాట్లాడుతున్న టీడీపీ నేతలు

అనంతపురం అర్బన్, జనవరి 21 ప్రభాతవార్త

రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అక్రమంగా భూములు కాల్ చేశారని ఆరోపణలు రావడంతో పత్రికల్లో కూడా వార్తలు ప్రచురితం అయ్యాయని వాటిని పరిశీలంచడానికి వెళ్తుంటే టిడిపి నేతలను అక్రమంగా అరెస్టు చేశారని టీడీపీ నేతలు పల్లె రఘునాథరెడ్డి, బికె.పార్థసారథి, ఉమామహేశ్వరనాయుడు, ఎంఎస్.రాజు, అనంతపురం జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరిలు పేర్కొన్నారు. శనివారం అనంతపురం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో వారు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి ఉషాశ్రీ చరణ్ అక్రమంగా భూములను అనేక ఆరోపణలు వచ్చాయని వాటిని నిజ నిర్ధారణ చేసుకోకుండా తన నిజాయితీని నిరూపించుకోకుండా టిడిపి నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని వారు ధ్వజమెత్తారు. తక్షణమే మంత్రి రాజీనామా చేసి మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, కళ్యాణదుర్గం ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఆలం నరసనాయుడు, ఆదినారాయణ, వెంకట శివుడుయాదవ్, కుంటిమద్ది రంగయ్య, నెట్టెం వెంకటేషులు, రామూర్మర్తినాయుడు, టిడిపి ఆత్మకూరు నాయకులు మండల కన్వీనర్ శ్రీనివాసులు, మాజీ కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ ఫిల్లల వేణుగోపాల్, మాజీ వైస్ ఎంపిపి పిల్లల ప్రతాప్, మండల తెలుగు యూత్ అధ్యక్షులు ఆనంద్, టిడిపి రాష్ట్ర నాయీబ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు ఆనంద్, మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ కందుల ఓబుళపతి, గుజ్జుల రవి మండల రైతు సంఘం నాయకుడు రవీంద్రారెడ్డి, టిడిపి నాయకులు వెంకటనారాయణ, బ్రహ్మయ్య, అక్కులప్ప, రామదాసు, పూల ఓబులపతి, ముదిగుబ్బ, మాజీ డీలర్ లక్ష్మినారాయణ, బాలానాయక్, గంగన్న, మనోరంజన్, దెబ్బ తగరకుంట సర్పంచు మాధవరాజు, లక్ష్మిదేవమ్మ, చెన్నమ్మ, పద్మావతి, మారెక్క టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నిధుల రికవరీ
పట్టించుకునే వారేరీ..!

- అవధులు దాటుతున్న సిబ్బంది అవినీతి..! - లక్షుంపల్లి గ్రామైక్య సంఘంలో రూ. 20 లక్షలు స్వాహా..?

నిర్లక్ష్యానికి నిలువుటద్దం యాడికిలోని స్త్రీశక్తి భవనం

తాడిపత్రి, ప్రభాతవార్త

స్వయం సహాయక సంఘాల నిర్వహణ గాడి తప్పుతోంది. రుణాలు పొందడం, సద్వినియోగం చేసుకోవడం, తిరిగి చెల్లించడం వంటి వాటికి ఆదర్శంగా నిలవాల్సిన ఈ వ్యవస్థ పనితీరు అస్తవ్యస్తంగా మారింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటం, కొందరు సిబ్బంది, కొన్ని సంఘాల ప్రతినిధుల అక్రమాలతో రుణాల చెల్లింపుల్లో అవినీతి పెరిగిపోతోంది. దీంత ఈ పకడ్బందీ వ్యవస్థ క్రమంగా బీటలు వారుతోంది. సంఘాల పటిష్ఠత కోసం ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో సమావేశాలు, అవగాహన సదస్సులు నిర్వహించాల్సిన అధికారులు మొక్కుబడి తంతుగా నిర్వహిస్తున్నారు. ఇటీవల యాడికి మండలం లక్షుంపల్లి గ్రామైక్య సంఘంతో పాటు యాడికి మండల సమాఖ్యలో చోటు చేసుకుంటున్న పరిణామాలు సంఘాల పటిష్టతను ప్రశ్నార్థకంగా మార్చాయి.

అక్రమాలకు ఆనవాళ్లు..!

!!యాడికి మండలం లక్షుంపల్లి గ్రామైక్య సంఘంలో స్త్రీనిధి రికవరీలో భారీగా అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఇటీవల జరిగిన విచారణలే నిదర్శనం. స్వయం సహాయక సంఘాల సభ్యులు చెల్లించిన రుణాల సొమ్ము దాదాపు రూ. 20 లక్షల వరకు స్వాహా చేసినట్లు సిబ్బంది, అదికారులపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీటికి సంబంధించిన చెల్లింపుల ఆధారాలు ఏవీ లేకపోవడంతో సభ్యులపైనే ఆ భారం పడనున్నట్లు వాదనలు వినిపిస్తున్నాయి. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారుల నిర్లక్ష్యంతోనే ఇంత పెద్ద మొత్తంలో సొమ్ము పక్కదారి పట్టినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

!!యాడికి మండలంలో దాదాపు ఏడేళ్లుగా ఒకే కుటుంబంలోని ముగ్గురు వ్యక్తులు యానిమేటర్లుగా పనిచేస్తూ మరొకరికి అవకాశం ఇవ్వకుండా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నా అధికారులకు పట్టింపు లేకుండా పోయిందని వాదనలు వినిపిస్తున్నాయి. మరో గ్రామంలో ఆశాకార్యకర్త, యానిమాటేరు రెండు పోస్టులు ఒకరికే అప్పచెప్పడం, మరో చోట అంగన్‌వాడీ ఆయాకే యానిమేటర్ బాధ్యతలు అప్పగించడం చూస్తుంటే ఇక్కడి వైకేపీ నిర్వహణ ఏ స్థాయిలో గాడితప్పిందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

!!స్వయం సహాయక గ్రామైక్య సంఘాల లీడర్లకు చెక్ పవర్ ఇచ్చినప్పటికీ మండల కేంద్రంలోని కొందరు యానిమేటర్లు అంతా తామై లీడర్ల చెక్‌బుక్కులు కూడా తమ వద్దే ఉంచుకొని ఆదిపత్యం చెలాయిస్తున్నారనే విమర్శలున్నాయి. తమకు ప్రభుత్వం రూ. 8 వేలు గౌరవ వేతనమిస్తున్నా సంఘాలకు రుణాలిచ్చినప్పుడల్లా రూ. 10 లక్షలకు రూ. 7 వేలు చేయి తడపాల్సిందేనని కొందరు యానిమేటర్లు పట్టుపడుతుండటం గమనార్హం.

!! రెండున్నరేళ్ల కిందట యానిమేటర్లుగా బాధ్యతలు స్వీకరించిన వారికి అవగాహన కల్పించాల్సింది పోయి అనుభవమున్న మరో యానిమేటర్ ద్వారానే వారి పనులు పూర్తి చేయిస్తున్నారు. రాయలచెరువు పరిసర గ్రామాల్లోని నలుగురు యానిమేటర్ల పనులన్నీ అనుభవమున్న మరో యానిమేటర్ ద్వారా చేయిస్తూ అతనికి వీరి నుంచి నెలకు ఇంత మొత్తం ఇచ్చేలా అధికారులే ఒప్పందం కుదర్చడం విశేషం.

!!స్వయం సహాయక సంఘాలతో తరచూ సమావేశాలు నిర్వహించడం, వారి చెల్లింపుల వివరాలు, ఇంకా చెల్లించాల్సిన వివరాలపై సభ్యులకు అవగాహన కల్పించాల్సిన అధికారులు, సిబ్బంది వాటిని గాలికి వదిలేశారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సభ్యులు పొందుతున్న లబ్ధి గురించి అధికారులు అవగాహన కల్పించడం గగనంగా మారింది.

!!మండలంలోని 917 సంఘాలకు రూ. 35.86 కోట్ల బ్యాంకు రుణాలిప్పించడం యాడికి మండల సమాఖ్య లక్ష్యం కాగా ఇంకా 337 సంఘాలు రూ. 20.51 కోట్ల రుణాలకు ఎదురు చూస్తున్నాయి. లక్షుంపల్లిలోని పార్వతి స్వయం సహాయక సంఘం స్త్రీ నిధి నుంచి రూ. 2 లక్షల రుణం పొంది మూడేళ్లవుతున్నా కేవలం రూ. 20 వేలు (26శాతం)మాత్రమే రికవరీ చేయడం, జ్యోతి సంఘం రూ. 3 లక్షల రుణం పొందగా ఇప్పటి వరకు రూ. 39,762 లు(40శాతం) మాత్రమే తిరిగి చెల్లించడం వంటి పరిణామాలు చూస్తుంటే అధికారుల పర్యవేక్షణ, సభ్యులకు కల్పించాల్సిన అవగాహన ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థమవుతోంది.

అధికారుల పర్యవేక్షణ ఒక్క యాడికి మండలంలోనే ఇలా ఉంటే నియోజకవర్గంలోని ఇతర మండలాల్లో ఎలా ఉంటుందో ఉన్నతాధికారులు అర్థం చేసుకోవాలని, పర్యవేక్షణ పెంచి సంఘాల పటిష్టతకు చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాల సభ్యులు కోరుతున్నారు.

ఈ ఏడాది నిరాడంబరంగా పరిటాల రవి వర్ధంతి కార్యక్రమం

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

- అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు మీ ప్రాంతంలోనే వర్ధంతి నిర్వహించుకోవాలి : మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి

అనంతపురం, జనవరి 21 ప్రభాతవార్త బ్యూరో

మాజీ మంత్రి, దివంగత నేత కీ.శే.పరిటాల రవీంద్ర ఈ నెల 24న 18వ వర్ధంతి కార్యక్రమాన్ని ఈ ఏడాది నిరాడంబరంగా నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. ప్రతియేటా వర్ధంతి కార్యక్రమాన్ని స్వగ్రామం వెంకటాపురం గ్రామంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తుంటేవారు. ఆ రోజు వేలాది మంది అభిమానులు తరలి రావడం, అన్నదానం మిగతా 4లో...

అన్ని శాఖల సమన్వయంతోనే

గృహ నిర్మాణంలో పురోగతి సాధించాలి

-గృహ నిర్మాణాల పురోగతిలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు

-జగనన్న కాలనీలకు బస్ సౌకర్యం కల్పించాలి -జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

నిర్మిస్తున్న ఇళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ బసంత్‌కుమార్

హౌసింగ్ అధికారులతో వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్

గోరంట్ల, జనవరి 21 ప్రభాతవార్త

పేదలందరికి ఇళ్లు గృహ నిర్మాణ కార్యక్రమం అనేది అన్ని శాఖల సమన్వయంతోనే సాధ్యమని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని జగనన్న కాలనీలు అయిన మల్లాపల్లి 300 గృహాలు, జీనవాండ్లపల్లి మారెమ్మగుడి వద్ద గల 417 గృహాల లేఅవుట్‌లో శనివారం పేదలందరికి ఇళ్లు పథకం గృహ నిర్మాణాల పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికి ఇళ్లు బృహత్తర పథకం అమలులో తహశీల్దార్లు, ఎంపిడిఒలు లేఅవుట్ల వారిగా బాధ్యతలు పంచుకుని హౌసింగ్ అధికారులతో సమన్వయంతో పనిచేయాలని పనితీరులో నిర్లక్ష్యవైఖరి ఉపేక్షించేదిలేదని కఠిన చర్యలు వుంటాయని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు ఇళ్ల నిర్మాణాల బిల్లులు అప్‌లోడ్ చేయకుండా పేమెంట్‌లు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. మౌళిక సదుపాయాల కల్పనలో ఇంటింటికి తాగునీటి సౌకర్యం, విద్యుత్, అంతర్గత రోడ్ల ఏర్పాటు కావాలన్నారు. ఉగాది నాటికి సామూహిక గృహ ప్రవేశాలకు సంబంధించిన లక్ష్యాలను అందిపుచ్చుకోవాలన్నారు. సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి లేఅవుట్లకు ఇన్‌చార్జ్‌లను లబ్ధిదారుల వారిగా లక్ష్యాల వారిగా ఉత్తర్వులు జారీ చేసి ప్రతులను ఈ రోజు జిల్లా కేంద్రానికి పంపాలని ఆదేశించారు. ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని, కలెక్టరేట్ నుండి రోజు వారిగా సమీక్షిస్తామని స్టేజి వారిగా పురోగతి సాధించాలని ఎక్కడైతే సిమెంట్, కడ్డీలు, వాకిళ్లు, లోగోలు తదితర సామాగ్రి సిద్ధంగా వున్న వాటిని, లబ్దిదారులను మోటివేట్ చేసి వాటి జాబితా సిద్ధం చేసి నిర్మాణం చేపట్టాలని ఆర్‌ఎల్‌ఆర్‌సి స్థాయి నుండి పూర్తి స్థాయికి స్టేజి కన్వర్షన్ రావడానికి ముందస్తుగా అవగాహన చేసుకుని లక్ష్యాలను నిర్ణయించుకుని అధికారులు ఉదయమే లబ్దిదారులకు మోటివేట్ చేసి పురోగతి సాధించేలా చర్యలు వుండాలన్నారు. ఇంకా ప్రారంభం కాని ఇళ్లను ప్రారంభించాలని, గోడ స్థాయి, మిగతా 4లో...

అక్రమాలను ప్రశ్నించడానికి వెళ్తుంటే అరెస్టులా..

- మీడియాలో.. ఛాలెంజ్‌లు చేస్తారు.. మళ్లీ అరెస్టులు చేయిస్తారు..

టిడిపి నేతలను ముందస్తు అరెస్టులు చేస్తున్న దృశ్యాలు

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 21 ప్రభాతవార్త

మీడియాలో.. ఛాలెంజ్‌లు చేస్తారు.. అక్రమాలను ప్రశ్నించడానికి నిరూపించడానికి వెళ్తే మాత్రం అరెస్టులు చేయిస్తారు.. ఇది మొత్తం ప్రజలు గమనిస్తుంటారని కళ్యాణదుర్గం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంత రాయచౌదరి పేర్కొన్నారు. శనివారంవారు మంత్రి ఉషాశ్రీ చరణ్ అక్రమాలపై ప్రశ్నించేందుకు కంబదూరు మండలం నూతిమడుగు పొలాల్లోకి వెళ్తుండగా సమాచారంతో పోలీసులు ముందస్తు అరెస్టులుచేశారు. గరికపాటిసురేష్, మాజీ మండల కన్వీనర్ గురుప్రసాద్, మాజీ వైస్ ఎంపిపి తలారి ఎర్రిస్వామి, మాజీ సర్పంచు బొమ్మగాని తిమ్మప్పచౌదరి, ఐదుకల్లు భాస్కర్, మాజీ సర్పంచు దండు సత్యనారాయణ, కొండాపురం సర్పంచు వనిత మల్లికార్జున, టిడిపి ఇళ్లకు పోలీసులు చేరుకుని హౌస్ అరెస్టు చేస్తున్నామని ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, ఉన్నం ఉదయ్‌భాస్కర్‌చౌదరిని ఉదయం ఐదు గంటలకే ఫోర్త్ టౌన్ సిఐ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో పోలీసులు వచ్చి హౌస్ అరెస్టు చేస్తున్నామని ఆదేశాలు జారీ చేశారు. కళ్యాణదుర్గం వెళ్లడానికి మీకు అనుమతి లేదని తేల్చి చెప్పిన పోలీసులు ఇదేనా ప్రజాస్వామ్యం అంటూ విస్తుపోయిన టిడిపి శ్రేణులు..

సుజలాన్ భూముల సందర్శనకు వెళ్లున్న బి,కె పార్థసారథి అరెస్ట్

ఆత్మకూరు జనవరి 21 ప్రభాతవార్త

సుజలాన్ భూముల సందర్శనకు వెళ్తున్న సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి,కె పార్థసారథిని పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. కంబదూరు, కనగానిపల్లి మండల పరిధిలోని నూతిమడుగు, భానుకోట గ్రామ సమీపంలో గల సుజలాన్ కంపెనీకి చెందిన భూము లను సందర్శించుటకు వెళ్లడానికి వీల్లేదు అంటూ కనగానిపల్లి పోలీసులు కొండపల్లి గ్రామం సమీపాన బి,కె పార్థసారథిని బలవంతంగా అదుపులోకి తీసుకొని,పోలీసుల వాహనంలో ఆత్మకూరు పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చారు.ఆయనతో పాటు తెదేపా నాయకులు రామ్మూర్తి నాయుడు,కుంటిమద్ది రంగయ్య,నెట్టం వెంకటేస్ తదితరులను కూడా పోలీసులు అరెస్టు చేయడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న ఆత్మకూరు మండల తెదేపా నాయకులు కన్వీనర్ శ్రీనివాసులు,మాజీ వైస్ఎంపిపి ప్రతాప్,బొమ్మయ్య,ఆనంద్ అదెప్ప తదితరులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని పార్థసారథిని పరామర్శించారు.అనంతరం వ్యక్తిగత పూచికత్తు మీద విడుదల చేశారు.

బి.కె. పార్థసారథిని అరెస్టు చేసిన పోలీసులు

కళాశాల చైర్మన్ చేతుల మీదుగా మొదటి బహుమతి ల్యాప్‌ట్యాప్‌ను అందుకుంటున్న సిద్దార్థ్

పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో జెఈఈ మెయిన్స్ ఆన్‌లైన్ మాదిరి పరీక్ష

అనంతపురం, జనవరి 21 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం, రుద్రంపేటలోని పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో జెఎస్‌కె ప్రజ్ఞ అకాడమీ, అనంతపురం ఆధ్వర్యంలో జెఈఈ మెయిన్స్ ఆన్‌లైన్ మాదిరి పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ పల్లె కిషోర్ మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా ఉన్న ఐఐటిల్లో ప్రవేశాలకు నిర్దేశించిన జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ (జెఈఈ) మెయిన్స్ పరీక్షకు ముందస్తు సంసిద్ధత కోసం ఆన్‌లైన్ మాదిరి పరీక్షను పివికెకె ఐటిలో, జెఎస్‌కె ప్రజ్ఞ అకాడమీ, అనంతపురం ఆధ్వర్యంలో నిర్వహిజంచామని, దీని కోసం మిగతా 4లో...

మామడూరు గ్రామంలో పశువైద్యశిభిరం నిర్వహించిన పశువైధ్యాదికారి

పశువులకు వైద్యం అందిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం జనవరి 21 ప్రభాతవార్త, : మండలంలోని మామడూరులో పశువైధ్యాదికారి సూర్యనారాయణరెడ్డి పశువైధ్య శిబిరం నిర్వహించి, పాడి పశువులలో వచ్చే పొదుగువాపు. గర్భకోశ వ్యాదులను పరిశీలించి తగిన వైధ్యం అందించారు. గ్రామాలలో గొర్రెలు,మేకల పెంపకం పట్ల జాగ్రత్త వ్యాది నివారణ మార్గాలను ప్రజలకు వివరించారు. అనంతరం పాడి పశువుల పెంపకంలో రైతులుతీసుకొవాల్సిన జాగ్రత్తలు 90 శాతం పైదూడలను పొందేలా సెమిన్‌లు వచ్చాయని ప్రజలకు తెలియజేశారు

ఘనంగా శ్రీశాంత లింగేశ్వరస్వామి పల్లకి ఉత్సవం

పల్లకిలో ఊరేగిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం జనవరి 21 ప్రభాతవార్త, : మండలం పరిధిలోని ముప్పకుంట గ్రామంలో ముమ్మడి శ్రీశాంతలింగేశ్వర స్వామి తపోక్షేత్రంలో పల్లకి మహోత్సవంను ఈ కేధార్‌నాథ్‌అలయ అస్థాన స్వామిజి శ్రీ నల్వడి శాంత లింగేశ్వరస్వామి వారి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు శనివారం ఉదయంనుండి కుంభాఅభిషేకం, గంగపూజ, రుద్రాభిషేకం, ధ్వజారోహణం,పల్లకి ఉత్సవం ప్రత్యేక పూజలతో స్వామివారిని కొలిచి భక్తులకు తీర్థ ప్రదాలు అందించారు.స్వామివారికి ప్రత్యేక పూజలతో గ్రామస్తులు కొలిచి కోరినకోర్కెలు తీర్చే దైవంగా ఉత్సవాలను నిర్వహించారు

మండల గ్రామ సచివాలయ కన్వీనర్‌గా తీన్మార్ తిమ్మరాజు

మండల గ్రామ సచివాలయ కన్వీనర్‌గా తీన్‌మార్ తిమ్మరాజు

శెట్టూరు, జనవరి 21 ప్రభాతవార్త : మండల పరిధిలోని సచివాలయ కన్వీనర్‌గా తీన్‌మార్ తిమ్మరాజును పార్టీ ప్రకటించింది. ఈ సందర్భంగా తీన్‌మార్ తిమ్మరాజు ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి తనకు ఇంతటి మహోన్నతమైన బాధ్యతను అప్పగించిన రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్‌కి, వైకాపా పార్టీకి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లే విధంగా పనిచేస్తానని మండలంలోని పార్టీ కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా తీన్మార్ తిమ్మరాజు తెలియజేశారు. సచివాలయ కన్వీనర్‌గా ఎన్నికైన తీన్మార్ తిమ్మరాజుని మండలంలోని వైసీపీ కార్యకర్తలు, నాయకులు, శుభాకాంక్షలు తెలియజేశారు.

మా ఆయనను పోలీసులు కిడ్నాప్ చేశారు

- ఉన్నం వరలక్ష్మి ఆరోపణ

ఉన్నం వరలక్ష్మి

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 21 ప్రభాతవార్త : కళ్యాణదుర్గం టీడీపీ యువ నేత డా.ఉన్నం మారుతి చౌదరిని పోలీసులు కిడ్నాప్ చేశారని మాకు సమాచారం ఉందని ఆయన భర్త ఉన్నం వరలక్ష్మి ఆరోపించారు. రాత్రి నుంచి నా భర్త ఎక్కడున్నాడని ఎవరిని అడిగినా ఆచూకీ చెప్పడం లేదన్నారు. ఈ సందర్భంగా పోలీసులపై, ప్రభుత్వంపై ఆమె మండి పడ్డారు.

26వ తేది కల్లుహోళ్ల గ్రామంలో ఉచిత వైద్య శిభిరం

- రెహరెండ్ డాక్టర్ కె.అనంతకుమార్

బొమ్మనహాళ్, జనవరి 21 ప్రభాతవార్త : మండల పరిధిలోని కల్లుహోళ్ల గ్రామంలో జనవరి 26వ తేది ఉచిత వైద్య శిభిరం, అమెరికా వైద్య బృందం సహకారంతో నిర్వహిస్తున్నట్లు రెహరెండ్ డా.కె.అనంతకుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కల్లుహోళ్ల గ్రామంలోని బిసి కాలనీలోగల చర్చి ఆవరణలో 26వ తేది అమెరికా వైద్యులు, వారి బృందం ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మండల ప్రజలు ఈ ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. పరీక్షలు నిర్వహించిన అనంతరం వ్యాధినిబట్టి ఉచిత మందులు, ఉచిత సర్వీసు చేయడం జరుగుతుందన్నారు. వ్యాధిని బట్టి మందులు సైతం అందిస్తామని వారు తెలిపారు. అత్యవసరమైన కొన్ని వ్యాధులకు రెఫర్ చేయడం జరుగుతుందన్నారు. ఈ ఉచిత వైద్యశిభిర కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

నిరసన తెలియజేయడానికి వెళ్తున్న వారిని అరెస్టు చేసిన పోలీసులు

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 21 ప్రభాతవార్త : నియోజకవర్గంలోని కంబదూరు మండలం నూతిమడుగు గ్రామం, భానుకోట గ్రామాల మధ్య ఉన్న భూములను మంత్రి ఉషాశ్రీచరణ్ అక్రమంగా సంపాదిస్తున్న దృష్ట్యా ఆ భూములను తెలుగుదేశంపార్టీ నాయకులు పరిశీలంచడానికి అనంతపురం పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ప్రియాంక, కంబదూరు మండల కన్వీనర్ శివన్న, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఒంటిమిద్ది, తలారిసత్తి, మల్లిపల్లి నారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రహీం, పాపంపల్లి గడ్డం రామాంజినేయులు, ఆర్కే వెంకటేషులు, గౌని మంజునాథ్‌రెడ్డి, ములకనూరు కృష్ణను పట్టణ పోలీస్‌స్టేషన్‌కి తరలించారు.

టిడిపి నేతలను అరెస్టు చేసిన దృశ్యం

ప్రమాదాల నివారణకు ట్రాఫిక్‌రూల్స్ పాటించాలి

హిందూపురం టౌన్, జనవరి 21 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్‌రూల్స్ పాటించాలని జిల్లా రవాణా అధికారి కరుణసాగర్‌రెడ్డి అన్నారు. జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా శనివారం హిందూపురం పట్టణంలో రవాణాశాఖ, పోలీసు సిబ్బంది విద్యార్థులతో కలిసి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రవాణాశాఖాధికారి మాట్లాడుతూ మత్తుపానీయాలు సేవించి, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. వాహనాల్లో ప్రయాణించేటప్పుడు సీటుబెల్ట్, హెల్మెట్ ధరించాలని, ప్రమాదాల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ఆర్టీఒ. కార్యాలయంలో పాఠశాల బస్సులను అధికారులు డ్రైవింగ్ చేసి తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మోటర్‌వాహన తనిఖీ అధికారులు రమణ, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం


ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

బెలుగుప్ప, జనవరి 21 ప్రభాతవార్త : మండల కేంద్రంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఉరవకొండ వైకాపా ఇన్‌చార్జ్ మాజీ ఎ మ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డికి బెలుగుప్ప ప్రజా ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. మారెమ్మ దేవాలయానికి భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. ఇంటింటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి నవరత్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుని ఏవైనా సమస్యలు ఉంటే అధికారులకు తెలియజేస్తూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వల్ల అందరికీ అన్ని విధాలా ఆదుకుంటున్నారని రాబోయే ఎన్నికల్లో మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి పెద్దన్న, జడ్పిటిసి మమతా త్రిలోక్‌నాథ్‌రెడ్డి, వైస్ ఎంపిపి పుష్పవతి, రేఖమ్మ, సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగ, కన్వీనర్ శ్రీనివాసులు, మాజీ సర్పంచు రామేశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమంగా అరెస్టు చేయడం తగదు

నిరసన తెలియజేస్తున్న టిడిపి నేతలు

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 21 ప్రభాతవార్త : రాష్ట్ర స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ భూ దందాలకు వ్యతిరేకంగా నిరసన చేస్తూ, ఉద్యమిస్తున్న కళ్యాణదుర్గం టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడును అనంతపురం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద అక్రమంగా పోలీసులు అడ్డుకుని ఉమామహేశ్వరనాయుడును జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, ద్విసభ్య కమిటీ మెంబర్ నరసనాయుడు, కళ్యాణదుర్గం మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ దొడగట్ట నారాయణ, రాష్ట్ర కార్యదర్శిలు ఆదినారాయణ, దేవళ్లమురళీ, బుగ్గయ్యచౌదరి, జిల్లా అధికార ప్రతినిధులు రామరాజు, సరిపూటి రమణ, క్లస్టర్ ఇన్‌చార్జ్, జిల్లా కార్యదర్శి తలారి సత్యప్ప, పట్టణ ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు, మొద్దుల వెంకటేష్, వడ్డెర్ల సంగం జిల్లా ఉప అధ్యక్షులు నాగరాజు, ఆవుల కిష్టయ్య, పెద్దన్న, కుందుర్పి మండల కన్వీనర్ ధనుంజయ, శెట్టూరు మండల కన్వీనర్ టి.ఆర్.తిప్పేస్వామి, శెట్టూరు మండల ప్రధాన కార్దయర్శి ఆదిశేషు, బిసి సెల్ మాజీ అధ్యక్షులు నగేష్ యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఇమ్రాన్ ఖాన్, శివలింగప్ప, ఐటిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదిమూలం మంజు, ఐటిడిపి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పర్వతనేని మధు, తెలుగు యువత అధ్యక్షులు నీలస్వామి, బొజ్జన్న తదితరులు పాల్గొన్నారు.

బేవనహళ్లిలో గడపగడపకు

పథకాలు వివరిస్తున్న ఎంఎల్‌సి

హిందూపురం టౌన్, జనవరి 21 ప్రభాతవార్త : హిందూపురం రూరల్ బేవనహళ్లి గ్రామంలో ఎంఎల్‌సి మహమ్మద్ ఇక్బాల్ శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి గ్రామంలో పర్యటించి సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన స్థానిక సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచు ఆనంద్, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీసి బస్సును ఢీకొన్న ఆటో

-6 మందికి గాయాలు

బస్సును ఢీ కొన్న ఆటో

గాయపడిన వారిని పరామర్శిస్తున్న ఎంఎల్‌సి

హిందూపురం టౌన్, జనవరి 21 ప్రభాతవార్త : హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని కొట్నూరు వద్ద శనివారం ఉదయం ఆటో ఆర్టీసి బస్సును ఢీ కొన్న సంఘటన చోటు చేసుకుంది. హిందూపురం నుండి కదిరికి వెళుతున్న ఆర్టీసి బస్సును కగ్గల్ నుండి ప్రయాణీకులతో హిందూపురం వస్తున్న ఆటో బస్సు వెనుక భాగంలో ఢీ కొంది. ఈ ప్రమాదంలో హిందూపురం రూరల్ సుబ్బిరెడ్డిపల్లి, కగ్గల్ గ్రామానికి చెందిన ఆరు మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో మహిళలు, చిన్నపిల్లలు వున్నారు. క్షతగాత్రులను హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ ఆసుపత్రికి చేరుకుని గాయపడిన వారిని పరామర్శించారు.

యువగళం పాదయాత్ర విజయవంతం కావాలంటూ ప్రత్యేక పూజలు

బాబయ్య దర్గాలో పూజలు చేస్తున్న దృశ్యం

పెనుకొండ, జనవరి 21 ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టనున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలంటూ తెలుగు దేశం పార్టీ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని పెనుకొండ ఊరువాకిలి శ్రీ ఆంజినేయస్వామి దేవాలయం, శ్రీ బాబయ్య స్వామి దర్గా, సి అండ్ ఐజి చర్చిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా సుబ్బరత్నమ్మ మాట్లాడుతూ.. నారా లోకేష్ చేపడుతున్న 4వేల కిలోమీటర్లు, 400 రోజులు చేస్తున్న యువగళం పాదయాత్రని విజయవంతం కావాలని ఈ ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు అనసూయమ్మ, అంగన్‌వాడీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగమణి, నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు లీలావతమ్మ, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బేబి, పరిగి మండల అధ్యక్షురాలు లలితమ్మ, పెనుకొండ మండల అధ్యక్షురాలు బోయ గాయత్రి, సోమందేపల్లి మండల అధ్యక్షురాలు సుజాతమ్మ, గోరంట్ల మండల అధ్యక్షురాలు ప్రభావతమ్మ, నియోజకవర్గ కార్యదర్శి సువర్ణమ్మ, సోమందేపల్లి మండల ఉపాధ్యక్షురాలు బి.నాగమణి, పరిగి మండల కార్యదర్శి నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రహదార్ల అభివృద్ధికి గుర్తింపు

గొడిసెలపల్లిలో సిసి రోడ్డు నిరిమస్తున్న దృశ్యం

డి.హిరేహాళ్ జనవరి 21 ప్రభాత వార్త : రహదార్ల అభివృద్ధికి గుర్తింపని ఇది ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవలని సర్పంచు రాళ్ళ రామలక్ష్మి సూచించారు. ఆమె వైకాపా నాయకులతో కలసి శనివారం డి.హిరేహాళ్ మండలం గొడిసెలపల్లి గ్రామంలోని కురుబ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణంకు భూమిపూజచేసి పనులు చేపట్టారు. గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.20లక్షలు మంజూరయ్యాయని ఆనాధులతో పనులు ప్రారంభించడం జరిగిందని ఆమె తెలిపారు. గడచిన నాలుగేళ్ళలో వివిధ పథకాల కింద కూడ్లూరు, గొడిసెలపల్లి గ్రామంల్లో రూ. 84 లక్షలతో సిసి రోడ్లు, తారు రోడ్లు లాంటి పలు రకాల అభివృద్ధి పనులు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. సర్పంచు సలహాదారులు రాళ్ళ తిమ్మారెడ్డి మాట్లాడుతూ తమ ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కాపు రామచంద్రారెడ్డి సహకారంతో ఈ అభివృద్ధి పనులకు శ్రీకారంచుట్టి పలు పనులు పూర్తి చేయడం జరిగిందని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. వైకాపా జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలకు పెద్దపీటవేస్తూ గ్రామాల అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యతనిస్తూ అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంటు పవన్‌కుమార్, మండల ఉపాధ్యక్షులు అనిత, ఉపసర్పంచు బోయ నారాయణ, ఆ వార్డు సభ్యులు శివగంగమ్మ, సింగిల్ విండో అధ్యక్షులు బండి వెంటరెడ్డి, విద్యా కమిటీ చైర్మెన్లు బోయ వన్నూరుస్వామి, బండి బీమరెడ్డి, వైకాపా నాయకులు నాగప్ప, కృష్ణారెడ్డి, సుధాకర్, కురుబ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పప్పుశనగ పంటకోత ప్రయోగం

పంటకోత ప్రయోగం నిర్వహిస్తున్న దృశ్యం

విడపనకల్లు, జనవరి 21 ప్రభాతవార్త : మండలంలోని కరకముక్కల గ్రామంలోని సర్వేనెంబర్ 290లో రైతు కెసి రంగస్వామి పొలంలో 5 ఇంటు 5 నిష్పత్తిలో శనివారం మండల వ్యవసాయాధికారి హెచ్.పెన్నయ్య ఆధ్వర్యంలో పప్పుశనగ పంటకోత ప్రయోగం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటకోత ప్రయోగం ద్వారా 2.050 కిలోల దిగుబడి వచ్చిందన్నారు. ఈ ప్రకార ం పండించిన శనగలు ఎకరాకు 5 నుండి 6 క్వింటాళ్ల వరకు దిగుబడి రావచ్చని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ రాఘవేంద్ర, ఎంపిఇఒ సురేఖ, ఇన్సూరెన్స్ ప్రతినిధులు ఓబులేసు, శ్రీనివాసులు, గ్రామ సర్పంచు జయరామాంజినేయులు, రామురెడ్డి, తిమ్మారెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

కొంకల్లు గ్రామ చెరువు వేలం పాట

గుడిబండ, జనవరి 21 ప్రభాతవార్త : మండల పరిధిలోని కొంకల్లు గ్రామ చెరువులో చేపల పెంపకానికి 24వ తేదిన మంగళవారం గ్రామ సచివాలయంలో ఈఓఆర్డి నాగరాజునాయక్, పంచాయితీ కార్యదర్శి రమేష్, సర్పంచు కవితా ఓబన్న ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే ఆసక్తి గల వారు గ్రామ పంచాయితీకి 10వేలరూపాయలు ధరావత్తు చెలి ంచి వేలం పాటలో పాల్గొనాలని, అదే విధంగా వేలం పాటలో పాల్గొనేవారు పంచాయితీకి ఎలాంటి బకాయిలు ఉండరాదని, అత్యధికంగా వేలం పాట పాడిన వారు మొత్తం నగదులో సగం నగదును అదే రోజు చెల్లించాలని తెలియజేశారు. ఈ అవకాశాన్ని ఆసక్తిగల అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రెండు గడ్డి వాముల దగ్ధం

- రూ.లక్ష ఆస్తినష్టం

దగ్ధమైన గడ్డి వాములు

గుడిబండ, జనవరి 21 ప్రభాతవార్త : మండల పరిధిలోని శంకరగల్లు గ్రామానికి చెందిన రైతు రంగే గౌడ్‌కు సంబంధించిన రెండు గడ్డి వాములు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ.. పశువుల కోసం రెండు గడ్డి వాములు ఏర్పాటు చేసుకున్నామని శుక్రవారం రాత్రి 10 గంటలకు రెండు గడ్డి వాములకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దాదాపు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని తెలిపారు. అలాగే సంబంధిత అధికారులు చొరవ తీసుకుని పశుగ్రాసం కోసం సహాయం చేయాలని కోరారు.

అక్రమ మద్యం స్వాధీనం.. ముగ్గురు అరెస్టు.. కారు, మద్యం సీజ్

స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న పోలీసులు

పెనుకొండ, జనవరి 21 ప్రభాత వార్త : కర్ణాటక నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పెనుకొండ సెబ్ అధికారులు శనివారం పట్టుకున్నారు. సెబ్ సిఐ సుబ్బారెడ్డి అందించిన వవరాల మేరకు కర్ణాటక రాష్ట్రం బాగేపల్లి నుంచి కారులో 20 బాక్సుల మద్యాన్ని తరలిస్తున్నట్లు సమాచారం అందింది అన్నారు. పెనుకొండ 44వ జాతీయ రహదారిపై కారును పట్టుకుని తనిఖీ చేయగా మద్యం బాక్సులు బయటపడ్డాయన్నారు. మద్యాన్ని కారును స్వాధీనం చేసుకుని ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన వివరించారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో కళాజాత

కొత్తచెరువు, జనవరి 21, ప్రభాతవార్త

మండల పరిధిలోని కొడపగానిపల్లి గ్రామంలోని ఎస్‌సి కాలనీ నందు శనివారం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు కొత్తచెరువు శాఖ ఆధ్వర్యంలో కళాకారులతో కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా మోతి ఉపేంద్ర కళాజాత సభ్యుల బృందం గ్రామీణ బ్యాంకుకు సంబంధించిన వివిధ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కళాజాతలో బ్యాంకుసేవలను గురించి, సామాజిక భద్రతా పథకాలు, అత్యవసర నిధి, పొదుపులు, రుణసదుపాయాలు, లోన్ రికవరీ వడ్డీ రేట్లు, బ్యాంకు సేవలపై సభ్యులకు ద్వారా మహిళలు, ప్రజలకు వివరించారు. తక్కువ వడ్డీతో గృహ, వాహన రుణాలు అందిస్తున్నామని అసిస్టెంట్ బ్యాంకు మేనేజర్ జయశంకర్ తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది రమేష్, యానిమేటర్ సంజీవప్ప, కళాజాత బృందం, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కళాజాత నిర్వహిస్తున్న బ్యాంకు సిబ్బంది

యువగళం పాదయాత్ర పోస్టర్ల విడుదల

యువగళం పాదయాత్ర పోస్టర్లను విడుదల చేస్తున్న తెదేపా నాయకులు

పుట్టపర్తిరూరల్, జనవరి 21, ప్రభాతవార్త : తెదేపా జాతీయ కార్యదర్శి నారాలోకేష్ ఈ నెల 27వ తేదిన చేపట్టనున్న యువగళం పాదయాత్ర పోస్టర్లను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, తెదేపా నాయకులు శనివారం విడుదల చేశారు. అనంతరం సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ, వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలు నలిగిపోతున్నారని, తిగిరి రాష్ట్రం గాడిలో పడాలంటే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును ఎన్నుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఎన్నికల ముందు ఒక్కఛాన్స్ అంటూ గద్దెనెక్కిన ముఖ్యమంత్రి 2.30 లక్షల ఉద్యోగాలిస్తామని, మద్యపాన నిషేధం చేస్తామని చెప్పి మోసం చేశాడన్నారు. విదేశీవిద్య పథకం రద్దు చేశారని, ఉన్న కంపెనీలను తరిమివేయడంతో కొత్త కంపెనీలు రావడం లేదన్నారు. ధరల పెరుగుదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కావున నారాలోకేష్ బాబు త్వరలో చేపట్టనున్న యువగళం పాదయాత్రను తెదేపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 400 రోజుల పాటు 4 వేల కిలోమీటర్ల మేర జరగనున్న ఈ పాదయాత్ర ప్రజా సమస్యలు తెలుసుకొని స్వర్గీయ ఎన్‌టిఆర్ మరియు చంద్రబాబు నాయుడు విజన్‌ను ముందుకు తీసుకెళ్ళేందుకు ఎంతగానో తోడ్పడుతందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు జిల్లా కార్యదర్శి అమ్మినేని కేశవనాయుడు, ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు కొత్తపల్లి జయప్రకాష్, ఊరువాకిలి సురేష్‌నాయుడు, పాపారెడ్డి, జేకరి నాయుడు, గంగాద్రి, ముత్యాలు, నరసింహ, సుధాకర్ తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

డా.వైఎస్ఆర్ యంత్రసేవ పథకం కోటేషన్లు ఇవ్వండి

పుట్టపర్తిరూరల్, జనవరి 21, ప్రభాతవార్త : డాక్టర్ వై.ఎస్.ఆర్ యంత్రసేవ పథకం ద్వారా శ్రీసత్యసాయి జిల్లా 2022-23 సంవత్సరానికి పవర్ వీడర్లు, రోటా వేటర్లు, మొదలగు వ్యవసాయ పరికరాలా, ఆయిల్ ఇంజన్లు, నీటిసరఫరా పైపులు, తయారు చేయు కంపెనీలు ఈ నెల 27 సాయంత్రం 05 గంటలలోపు కొటేషన్లు ఇవ్వాలని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్, జిల్లా ప్రైస్ మానిటరింగ్ కమిటీ ఛైర్మన్ టి.ఎస్.చేతన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. సదరు కంపెనీలు అర్హత కలిగి ఉండి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ కమీషనర్ కార్యాలయంలో నమోదు చేసుకున్న ఆసక్తి గల తయారీసంస్థలు లేదా సరఫరా దారులు daosathyasai@gmail.com కుమేయిల్ చేయవలసిందిగా ఆయనకోరారు. పూర్తివివరాలకు శ్రీ సత్యసాయి జిల్లా టెండర్ల వెబ్ సైట్ నందు సందర్శించాలని సంయుక్తకలెక్టర్ కోరారు.

10వతరగతి పరీక్షఫీజుల గడువు పెంపు సద్వినియోగం చేసుకోండి

కొత్తచెరువు, జనవరి 21, ప్రభాతవార్త : 2023 ఏప్రిల్‌లో జరగబోయే 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కొరకు పరీక్ష ఫీజు చెల్లించేందుకు గడువును పొడిగించడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జ్ డిఇఒ మీనాక్షి ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని ప్రభుత్వ, మున్సిపల్, ఎయిడెడ్ గుర్తింపు పొందిన అన్ని పాఠశాలల విద్యార్థులు పరీక్షల ఫీజుల ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా చెల్లించాలని కోరారు. ఈ అవకశాన్ని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఈ నెల 23 నుండి 26లోపు రూ.500ల అపరాధరుసుముతో ఫీజులు చెల్లించవచ్చని ఆపైన 27వ తేది నుండి 31వ తేదిలోపు రూ.1000ల అపరాధ రుసుముతో చెల్లించాల్సి ఉంటుందన్నారు.

నారేలోకేష్ యువగళం పాదయాత్ర పోష్టర్ల విడుదల

పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

కొత్తచెరువు, జనవరి 21, ప్రభాతవార్త : మండల కేంద్రమైన కొత్తచెరువులోని తెదేపా పార్టీ కార్యాలయం నందు తెదేపా నాయకుల ఆధ్వర్యంలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 27న కుప్పం నుండి ప్రారంభించనున్న యువదళం పాదయాత్ర పోస్టర్లను శనివారం తెదెపా నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ పాదయాత్ర 400 రోజులు 4 వేల కిలో మీటర్ల మేర ఉంటుందని, తెద

నిత్య కృషి వలుడు డా.కత్తి మండ ప్రతాప్

-తిరుపతిలో ఘనంగా జన్మదిన వేడుకలు

- అనంతపునరం, కందుకూరులో అన్నదానం

- దేశ వ్యాప్తంగా పలు చోట్ల సామాజిక సేవా కార్యక్రమాలు

అనంతపురం, జనవరి 21 ప్రభాతవార్త బ్యూరో

దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తి మండ ప్రతాప్ విద్య, సాహిత్య, సామాజిక సేవా రంగాలలో నిత్యకృషీవలుడని పలువురు వక్తలు పేర్కొన్నారు. తిరుపతి జీవకోనలోని విశ్వం ఉన్నత పాఠశాలలో శనివారం డా.ప్రతాప్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీశ్రీ కళావేదిక తిరుపతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన సభకు ప్రధాన కార్యదర్శి అరవ జయపాల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరి సర్వోత్తమనాయుడు హాజరై మాట్లాడారు. జిల్లా శాఖ గౌరవ సలహాదారు, విశ్వం విద్యా సంస్థల చైర్మన్ విశ్వనాథరెడ్డి, డైరెక్టర్ విశ్వచందన్‌రెడ్డి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, కళావేదిక జిల్లా కార్యదర్శి రాళ్లపల్లి రజని, సురేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలోప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అన్నదానం చేశారు. శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పతికి రమేష్ నారాయణ అధ్యక్షత వహించగా, సభకు ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకల్లో కార్పోరేటర్ అబుసాలెహా, శ్రీశ్రీ కళావేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి టివి.రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్, సాయిట్రస్టు అధ్యక్షులు విజయసాయి, యువజన కమిటీ అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ కత్తి మండ ప్రతాప్ సేవలకు గుర్తింపుగా 2019లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సాహిత్య అకాడమీ సభ్యుడిగా ఎంపికయ్యారని చెప్పారు. శ్రీశ్రీ కళావేదిక చైర్మన్‌గా కవులను ప్రోత్సహిస్తూ, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వందకు పైగా జాతీయ శత కవి సమ్మేళనాలు నిర్వహించిన ఘనత ప్రతాప్‌కే దక్కుతుందన్నారు. పలు జాతీయ స్థాయి అవార్డులు ఆయన సొంతమయ్యాయన్నారు.

మంత్రి ఉషాశ్రీచరణ్ భూ దందాపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్

అనంతపురం, జనవరి 21 ప్రభాతవార్త బ్యూరో

మాట్లాడుతున్న జాఫర్

వైసీపీ రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ తన భర్త పేరు మీదుగా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో రైతుల భూములు, 160 ఎకరాలు ప్రభుత్వ భూములు కారు చౌకగా తీసుకుని అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు కథనాలు వస్తుంటే విచారణ ఇవ్వాలి, లేదంటే సంజాయిషీ ఇచ్చు కోవాలి, అట్లు కాకుండా ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీలపైన ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. భూ దందాలకు సంబంధించిన అంశంపై సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించాలి, రెండవది వైసీపీ రాష్ట్ర ప్రభుత్వం జీవో 1 తీసుకురావడం అప్రజాస్వామికం, ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జీవో 1 ఉపసంహరించాలని ఏపి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, హైకోర్టులో పిల్ వేయడం జరిగింది. ఈ నెల 30 రౌండ్‌టేబుల్ సమావేశాలు మండల, నియోజకవర్గ కేంద్రాలలో, ఫిబ్రవరి 6 తహశీల్దారు, కలెక్టర్ కార్యాలయాలలో ధర్నాలు, ఫిబ్రవరి 22 జరుగు విజయవాడ మహాధర్నాను జయప్రదం చేయండని పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి, ప్రభుత్వ రంగంలోనే ఉండాలని ఈ నెల 23, 24, 25 తేదీలలో కళ్యాణదుర్గం, గుంతకల్లు, ఆర్‌డిఓ కార్యాలయంలో దీక్షలు, అనంతపురం నగరంలో నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు.

పుస్తక ఆవిష్కరణ, తరిమెల రచనలపై పుస్తక సమీక్ష

అనంతపురం, జనవరి 21 ప్రభాతవార్త బ్యూరో

తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి

నేటి ఉదయం 10:30 గంటలకు అనంతపురంలోని ఎన్జీఓ హోంలో తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి రచించిన మేరా భారత్ మహాన్ నూతన పుస్తక ఆవిష్కరణ సభతోపాటు, 3 సంవత్సరాల కాల వ్యవధిలో 11 పుస్తకాలు రాసి ప్రచురించిన పుస్తకాలపై సమీక్ష కార్యక్రమం జరుగునని మానవత కో కన్వీనర్ సలీమ్ మాలిక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి ఆశయించిన రోగులు వారి సాధక బాధకాలు ముఖ్యంగా పేదలు పడే ఇబ్బంది తన జీవితంలో ఎదురైన అనుభవాలను అక్షర రూపం ఇచ్చి ఆ అక్షర రూపాలను 11 పుస్తకాలుగా ముద్రించి సమాజానికి అందించిన విషయం మనందరికీ తెలిసిందే., ఈ పుస్తక సమీక్ష కార్యక్రమానికి ప్రముఖ కవి ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన, ఆవిష్కర్తగా శ్రీ జన్నె గణేష్ ఓపాజిటివ్ రక్తదాత, అనంతపురం, ప్రముఖ కవి అస్తిత్వ యుద్ధ యోధుడు డాక్టర్ బావికాటి రాఘవేంద్ర సమీక్షకులుగా, ఆత్మీయ అతిథులుగా ప్రముఖ కవిత్రి విరసం రచయిత ఆర్.శశికళ, వేలూరు జయచంద్ర, టీచర్ రాధాస్కూల్ ఆఫ్ లర్నింగ్, పాల్గొంటారని మానవత కో కన్వీనర్ సలీమ్ మాలిక్ తెలియజేశారు.

టిడిపి నేతలను ఖండించిన దండు శ్రీనివాసులు

శింగనమల, జనవరి 21 ప్రభాతవార్త



పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసులు

టిడిపి నేతలు అనంతపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, కళ్యాణదుర్గం ఉమా మహేశ్వరనాయుడు, రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణలను పోలీసులు అరెస్టు చేయడాన్ని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు తీవ్రంగా ఖండించారు. పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ఐదు రోజుల నుంచి రాష్ట్ర మంత్రి ఉషాశ్రీచరణ్‌పై వస్తున్న భూ కుంభకోణంపై ప్రతిపక్షాలు సంఘటనా స్థలానికి పరిశీలించడానికి వెళ్తున్న వారిని పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అన్ని ఆధారాలతో మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తామంటే తమకు అవకాశం కల్పించకుండా ఇలా అరెస్టు చేయడాన్ని ప్రజా స్వామ్యంలో ఏమంటారని ప్రశ్నించారు. ఈ పత్రికా సమావేశంలో టిడిపి నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, ఎం.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలను ప్రశ్నిస్తే అరెస్టులా.. అక్రమాలను ప్రశ్నిస్తే టిడిపి నేతలను అరెస్టు చేయడాన్ని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి తీవ్రంగా ఖండించారు. శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర మంత్రి ఉషాశ్రీ చరణ్ కళ్యాణదుర్గం నియోజకవర్గంలో భూ అక్రమాలకు పాల్పడిందని వీటిని పరిశీలించడానికి వెళ్తున్న టిడిపి ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వర్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, పార్టీ కార్యదర్శి తలారి ఆదినారాయణ, బిసి సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్యలను అరెస్టు చేసి అనంతపురం పట్టణంలోని 4వ పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

ప్రతిపక్ష నేతలను అరెస్టులు చయడం దారుణం: ప్రతిపక్ష పార్టీ నేతలను పోలీసులు అరెస్టు చేయడం దారుణమని మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్ పేర్కొన్నారు. శనివారం ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. పార్టీ అధిష్టానం మేరకు నిజనిర్ధారణ చేయడానికి కళ్యాణదుర్గం బయల్దేరిన తెలుగు దేశ ంపార్టీ జిల్లా నాయకులను పోలీసులు హౌస్ అరెస్టు చేయించి మంత్రి అన్యాయాలను, అక్రమాలకు పాల్పడకుంటే అక్కడ వెళ్లనీయకుండా పోలీసుల చేత ఎందుకు అడ్డగించారని విమర్శించారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు.

సామాజిక న్యాయం వైసీపీతోనే సాధ్యం

- ఎమ్మెల్యే అనంతను సత్కరించిన పలు కార్పోరేషన్ల డైరెక్టర్లు

ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని సన్మానిస్తున్న పలు కార్పోరేషన్ల డైరెక్టర్లు

అనంతపురం సిటీ, జనవరి 21 ప్రభాతవార్త

సామాజిక న్యాయం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పలు బిసి కార్పోరేషన్ల డైరెక్టర్లు పేర్కొన్నారు. పలు బిసి కార్పోరేషన్లు మరో రెండేళ్లు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని హర్షిస్తూ కార్పోరేషన్ల డైరెక్టర్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందించి తమ పదవీ కాలాన్ని పొడిగించడానికి సహకరించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో గుర్తింపుకు కూడా నోచుకోని కులాలను గుర్తించి ఒకేసారి 56 బిసి కార్పోరేషన్లు ఏర్పాటు చేయడమే కాక పాలక వర్గాలను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతోందన్నారు. బిసిలంతా వైసీపీ వెంటనే నడుస్తారని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయీ బ్రాహ్మణ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, రాష్ట్ర ఆర్యకటిక వెల్ఫేర్ కార్పోరేషన్ డైరెక్టర్లు లక్ష్మి నాగేంద్ర, దీపికబాయి, దివాంజిరావు, రాష్ట్ర మేదర వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని రాఘవేంద్ర, రాష్ట్ర సగర ఉప్పర వెల్ఫేర్ కార్పోరేషన్ డైరెక్టర్ అన్నపూర్ణ, నవీన్ పాల్గొన్నారు.

ఉనికి కోసమే మంత్రి ఉషాశ్రీ చరణ్‌పై ఆరోపణలు

అనంతపురం సిటీ, జనవరి 21 ప్రభాతవార్త

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ నేతలు

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్ర మంత్రి ఉషాశ్రీ చరణ్‌పై టీడీపీ నేతలు వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని వైసీపీ నేతలు విమర్శించారు. జిల్లా వైకాపా కార్యాలయంలో సోమవారం జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళ, మాజీ ఎడిసిసి బ్యాంకు చైర్మన్ పామిడి వీరాంజినేయులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా మంత్రి బిసి మంత్రి అయిన ఉషాశ్రీ చరణ్‌పై కొన్ని రోజులుగా టిడిపి నేతలు వ్యక్తిగత విమర్శలు చేస్తుండటం దౌర్భాగ్య కరమన్నారు. అసైన్డ్ భూములను మంత్రి కొనుగోలు చేశారని చెబుతున్న టిడిపి నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని వారు విమర్శించారు. అసైన్డ్ భూముల కొనుగోలు, ఆక్రమణలు టిడిపి నేతల నైజం అని, గతంలో జిల్లాలోని కియా వద్ద రాజధానిగా చెప్పుకున్న అమరావతిలోనూ టిడిపి నేతలు పెద్ద ఎత్తున అసైన్డ్ భూములు కొనడం, లాక్కోవడమే ఇందుకు నిదర్శనమని వారు పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మూడున్నరేళ్లపాటు మొద్దునిద్ర పోయిన టీడీపీ నేతలు ఉనికి కోసం రానున్న ఎన్నికల్లో టికెట్టు కోసం పోటీలు పడి మంత్రిపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పెద్ద ఎత్తున సామాజిక న్యాయాన్ని పాటిస్తూ మహిళలకు ఉన్నత పదవులు కేటాయించడంతో తమకు భవిష్యత్తు లేదన్న భయంతో బిసి మంత్రిపై వ్యక్తిత్వాన్ని కించపరిచేలా అసత్య ఆరోపణలు చేస్తున్నారని వారు స్పష్టం చేశారు.

పద్ధతి మార్చుకో ఉసిగొల్పే అలవాటు నీకుంది

- మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్, జనవరి 21 ప్రభాతవార్త

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

పద్ధతి మార్చుకో.. అందరిని ఉసిగొల్పే చరిత్ర నీదని, కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఎమ్మెల్యే అనంత వెంకటరామి రెడ్డిపై నిప్పులు చెరిగారు. శనివారం తన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఫెర్రర్ విగ్రహంపై ఒకటే చెబుతున్నానని, సొంత డబ్బులతో పెట్టాను, అధికారుల అనుమతులు నా దగ్గర ఉన్నాయి. నీవు ఆపలేవు ఎవరు ఆపలేరు. అవసరం అనుకుంటే సుప్రీం కోర్టుకు వెళ్లి విగ్రహం ప్రతిష్టిస్తానని పేర్కొన్నారు. నీవు కుయుక్తులతో కుతంత్రాలతో అక్కడ విగ్రహం లేకుండా చేయాలని చేస్తున్నావని వెంకటరామిరెడ్డిపై ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజాస్వామ్య హితంగా నడవడం లేదని, సామాజిక శ్రేయస్సు కోరే సమైక్యవాదులంతా కలిసి రావాలని పేర్కొన్నారు. ఎన్ని నిర్బంధాలు పెట్టినా లోకేష్ పాదయాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు.

ఉపాధ్యాయులపై చిన్న చూపు తగదు

అనంతపురం న్యూటౌన్, జనవరి 21 ప్రభాతవార్త

తనిఖీల పేరుతో ఉపాధ్యాయులను వేధిస్తూ వారిని చిన్న చూపు చూడడం తగదని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాల విద్యాశాఖ అధికారులు ఇటీవల పలు పాఠశాలల తనిఖీల సందర్భంగా మూల్యాంకనం, పాఠ్యప్రణాళికలు, ఇతర అంశాల విషయమై ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం బాధాకరమన్నారు. ఉపాధ్యాయులపై భోధనేతర పనుల భారం వేసి పాఠ్యాంశాల బోధనకు దూరం చేయడమే కాకుండా వారిని తీవ్ర ఒత్తిడికి గురి చేశారన్నారు. ఉపాధ్యాయులు తమ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వర్తించేలా ప్రోత్సహించాలే కానీ ఇలా భయభ్రాంతులకు గురి చేయడం తగదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఉపాధ్యాయులను వేధజంచడం మానుకోకపోతే సమాజానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు.

నేషనల్ లెవెల్‌కు శ్రీ చైతన్య విద్యార్థి ఎంపిక

విద్యార్థినిని అభినందిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జనవరి 21 ప్రభాతవార్త

స్థానిక కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్యలో ఎనిమిదవ తరగతి చదువుతున్న కె.సాయి దినేష్ కార్తిక్ ఏలూరు జిల్లాలోని చింతలపూడిలో జనవరి 10, 11వ తేదిలలో జరిగిన స్టేట్ లెవెల్ టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్‌షిప్‌లో విజయం సాధించి నేషనల్ లెవెల్‌కు సెలెక్ట్ అయ్యారు. ఈ విద్యార్థిని ఏజిఎం సుబ్బారెడ్డి పుష్పగుచ్చం అందించి అభినందించారు. ఇలా శ్రీ చైతన్య విద్యార్థి జాతీయ స్థాయికి ఎంపిక కావడం ఎంతో గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం, అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, డీన్‌లు రుషిబాల అప్పలనాయుడు, ఏఓ గోపాల్, పిఈటి సురేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరులో మెగా ఉచిత కంటి వైద్య శిబరం

ఆత్మకూరు జనవరి 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు తోపుదుర్తి చార్టీబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఉచిత కంటి వైద్య శిబరం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిపి హేమలత తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూనియర్ కాలేజ్‌లో 23వ తేదిన రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుచేస్తునమన్నారు. చిన్న పిల్లలు, వికలాంగులు, వృద్ధులు, కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చూసుకోవాలని పిలునిచ్చారు.

రాబోయేది వైసీపీ ప్రభుత్వమే

- సచివాలయాల కన్వీనర్లుగా ఆసిఫ్, కుమార్‌రెడ్డి ఎన్నిక

పామిడి, జనవరి 21 ప్రభాతవార్త

ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

ఆసిఫ్, కుమార్‌రెడ్డి

రాబోయేది వైసీపీ ప్రభుత్వమే అని రాష్ట్ర ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి, గుంతకల్లు ఎమ్మెల్యే గా వై.వెంకట్రామిరెడ్డి తిరిగి బాధ్యతలు చేపట్టడం ఖాయమని పామిడి పట్టణ, రూరల్ సచివాలయాల కన్వీనర్లుగా ఎన్నికైన బిబిఎస్ ఆసిఫ్, ఎన్నారై కుమార్‌రెడ్డి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి క్యాంపు కార్యాలయం నందు శనివారం జరిగిన వైసీపీ శ్రేణుల సమావేశంలో పామిడి పట్టణ, రూరల్ సచివాలయాల కన్వీనర్లుగా బిబిఎస్ ఆసిఫ్, ఎన్నారై కుమార్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈసందర్భంగా బిబిఎస్ ఆసిఫ్, ఎన్నారై కుమార్‌రెడ్డి మాట్టాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా ప్రజాభ్యున్నతిని ఆకాంక్షిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జగన్మోహన్‌రెడ్డి లక్ష్యానికి అనుగుణంగా ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూనే ప్రజాభ్యున్నతికి పాటుపడుతున్నారని ఈనేపద్యంలో పామిడి అభివృద్ధి ప్రత్యేక నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరటం జరిగిందని త్వరలోనే పట్టణ రూపురేఖలను మార్చబోతున్నారని తెలియజేశారు. ముఖ్యమంత్రి సాధిస్తున్న ప్రగతి, అమలు చేస్తున్న పథకాలే రాబోవు ఎన్నికల్లో వైసీపీకి శ్రీరామరక్షగా నిలుస్తాయని తద్వార మరో 30 ఏళ్ళు ఆయన ముఖ్యమంత్రిగా ఉంటారన్నారు. పామిడి పట్టణ, రూరల్ సచివాలయాల కన్వీనర్లుగా ఎన్నికైన బిబిఎస్ ఆసిఫ్, ఎన్నారై కుమార్‌రెడ్డిలకు ఎంపీపీ భోగాతి మురళీ మోహన్‌రెడ్డి, రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి అభినందించారు. అనంతరం ఎమ్మెలే ్య వై.వెంకట్రామిరెడ్డిని ఆపార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు.

ఆసుపత్రిని పరిశీలించిన జిల్లా వైద్యాధికారి

ఆత్మకూరు జనవరి 21 ప్రభాతవార్త

ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ వీరబ్బాయి అకస్మీత తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ కార్యక్రమాల మాతా శిశు సంరక్షణ సేవలు, అసంక్రమిత వాధ్యుల సర్వే అప్లోడ్‌లపై ఆరాదీశారు. పిహెచ్‌సి కాన్పులు ఇంప్రూవ్ చేయాలని తెలియజేసి, ఆసుపత్రి రికార్డులను పరిశీలించి, ఆసుపత్రి పని తీరు బాగుందని సంతృప్తిని వ్యక్తంచేవారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుజాత, డాక్టర్ దయాకర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఇల్లు వేగవంతం చేయండి

హౌసింగ్ లబ్దిదారులతో మాట్లడుతున్న అదికారులు

బుక్కరాయసముద్రం జనవరి 21 ప్రభాతవార్త

జగనన్న ఇల్లు నిర్మాణం వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అదికారి హౌసింగ్ డిఈ శ్రీమన్నారాయణ, తహశీల్దార్ మోహన్‌కుమార్, ఎంపిడిఓ తేజోత్స్న అన్నారు. శనివారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రేగడికొత్తూరు గ్రామాల్లో హౌసింగ్ డే కార్యక్రమం భాగంగా కాలనిల్లో పర్యటించారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతు ఇల్లు నిర్మాణం పూర్తిచేయాలని హౌసింగ్ కు సంబందించి ఎటువంటి సమస్యలు లేకుండ చూడాలని అదికారులను ఆదేసించారు. ఇల్లు నిర్మాణం పై లబ్దిదారులకు అవగాహన కల్పించారు. ఇల్లు నిర్మాణాలకు అవసరమైన సిమెంట్, ఇసుక, సక్రమంగా అందుతున్నాయలేదాని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన గడువు లోపల ఇల్లు నిర్మాణాలు పూర్తిచేయాలని లబ్దిదారులకు తెలియజేశారు. ఉగాది కి ఇల్లు పూర్తిచేసుకొని సిద్దంగ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు హౌసింగ్ ఏఇ రాజశేఖర్‌రెడ్డి, ఈఓఆర్డీ దామోదరమ్మ, ఉపాధిహామి సిబ్బంది పాల్గొన్నారు.

సురక్షిత నీరు అందించడమే మా లక్ష్యం

గ్రామ సర్పంచ్ మూలి లక్ష్మికళ లోక్‌నాథ్‌రెడ్డి, జాతీయ జల జీవన్ మిషన్ కేంద్ర కమిటీ సభ్యులు

అనంతపురం రూరల్, జనవరి21 ప్రభాతవార్త:

జాతీయ జల జీవన్ మిషన్ కేంద్ర కమిటీ సభ్యులతో కలసి కామారుపల్లిలో పర్యటిస్తున్న సర్పంచ్.

అనంత రూరల్ మండలం కామారుపల్లిలోని ప్రతి ఇంటికి సురక్షిత నీరు అందించడమే మా ముఖ్య లక్ష్యమని గ్రామ సర్పంచ్ మూలి లక్ష్మికళ లోక్‌నాథ్‌రెడ్డి, అలాగే జిల్లాలోని ప్రతి ఇంటికి జల జీవన్ మిషన్ ద్వారా మంచి నీరు అందించడమే జల జీవన్ మిషన్ లక్ష్యమని జాతీయ జల జీవన్ మిషన్ కేంద్ర కమిటి సభ్యులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కపిల్‌దేవ్ శర్మ, కులదీప్ బద్వాల్ తెలిపారు. శనివారం వారు అనంత రూరల్ మండలంలోని కట్టకిందపల్లి, కామారుపల్లి, కురుకుంట, చిప్పంపల్లిసజ్జలకాలువలో పర్యటించి జల జీవన్ ద్వారా ఏర్పాటు చేసిన కుళాయిలాను, నీరును పరిశీలించారు. అలాగే నీటి నాణ్యత పరీక్షల పైన గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్ళి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో జల జీవన్ మిషన్ ప్రాజెక్టులో భాగాంగ 2024లోపు ప్రతి ఇంటికీ కుళాయిలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం కామారుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో సర్పంచ్ మాట్లాడుతూ జల జీవన్ మిషన్ ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికీ మంచి నీరు కుళాయిలాను అందించి ప్రజలందరికి సురక్షిత నీరును అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ హసాన్‌బాషా, డీఈఈ వసీమారెహానా, ఏఈఅంజినేయులు, డిపిఎంనాగాంజనరెడ్డి, నరేష్, మౌళీశ్వరుడు, హరినాథ్‌రెడ్డి, శ్రీనివాసులు, సర్పంచ్‌లు మూలి లక్ష్మికళ లోక్‌నాథ్‌రెడ్డి శివశంకర్, పంచాయితీ కార్యదర్శులు సర్దార్ వలి మల్లికార్జునరెడ్డి, రైస్ఎన్‌జీఓ వెంకటేష్, కమ్మూరుశీనా, శ్రీనివాసులు, ఓబులపతి, ఉమాదేవి, సచివాలయ సిబ్బంది, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల అభ్యర్థుల చెకింగ్‌కు తర్పీదు

అనంతపురం క్రైం, జనవరి 21 ప్రభాతవార్త

కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీలు చేసి ఎలక్ట్రానిక్ వస్తువులు వెంటనే తీసుకెళ్లకుండా చెక్ చేసేందకు పోలీసులు సిబ్బందికి తర్పీదు అందిచారు. శనివారం జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు ఏఆర్ అదనపు ఎస్పీ ఎ.హనుమంతు, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసుల పర్యవేక్షణలో సిబ్బందికి స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. డిఎఫ్ఎండి, హెచ్‌హెచ్‌ఎండిల ద్వారా తనిఖీల డెమో నిర్వహించారు. పురుష అభ్యర్థులను, మహిళా అభ్యర్థులను వేర్వేరుగా చెక్ చేసి సెల్ ఫోన్, వాచ్‌లు, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్షా కేంద్రాలలోకి తీసుకెళ్లకుండా ఉండేలా మెళకువలు సూచించారు.

పోలీసులకు తర్పీదు ఇస్తున్న దృశ్యం

జగనన్న కాలనీలో లబ్దిదారులు ఇల్లు నిర్మించుకోవాడానికి ప్రోత్సాహలు అందిస్తాం

- అధికారులు,ప్రజాప్రతినిధులు.

అన

04ATP13_04ATP13.qxd 21-01-2023 PM 10:23 Page 1

తాగునీటి సమస్య లేకుండా చేయడానికి పకడ్బందీ చర్యలు..!

- ఉరవకొండ నియోజకవర్గంలో 135 పనులకు రూ.65.94 కోట్లు మంజూరు
- ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో నియోజకవర్గ సమీక్షలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో తాగునీటి సమస్యపై సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, జనవరి 21 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు, బెలుగుప్ప, కూడేరు మండలాల్లో ఎక్కడా తాగునీటి సమస్య ఊసే లేకుండా శాశ్వత పరిష్కారానికి అవసరమైన సంప్‌లు, ఓహెచ్‌ఎస్‌ఆర్‌లు, పైప్‌లైన్లు ఏర్పాటు చేయడానికి పకడ్బందీ చర్యలు చేపట్టడం జరుగుతోందని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో శనివారం మధ్యాన్నం ఆయన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో నియోజకవర్గస్థాయి సమీక్ష నిర్వహించగా ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ సఫ్రీన్, ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, కూడేరు, బెలుగుప్ప మండలాల ఏఈలు ఫమీదా, ధనుంజయ, దాక్షాయణి, ఫాతిమా, హర్షవర్ధన్, మండల పరిషత్ ఏఓ జయరాములు హాజరయ్యారు. మండలాల్లోని గ్రామాల వారిగా ఎమ్మెల్సీ నీటి సమస్యలను అధికారులకు వివరించి వాటి పరిష్కారానికి తీసుకొంటున్న చర్యలపై ఆరా తీశారు. ఎమ్మెల్సీ సమీక్ష నుంచే ఆర్‌డబ్ల్యూఎస్ సీఈ లలితకుమారి ఫోన్‌చేసి పలు సమస్యలను వారిదృష్టికితీసుకెళ్లారు.అనంతరం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నంబర్ 918లో తన విజ్ఞాపన మేరకు ఉరవకొండ నియోజకవర్గానికి అధిక ప్రాధాన్యతనిస్తూ 65.94 కోట్ల రూపాయల వ్యయంతో దాదాపు 135 పనులు చేపట్టడానికి ఆమోదముద్ర వేసిందన్నారు. ఉదిరిపికొండ నుండి ఉరవకొండ వరకు ప్రత్యేక తాగునీటి పైప్‌లైన్, 90కేఎల్ ఓహెచ్‌ఎస్‌ఆర్‌కు 16.34 కోట్లు మంజూరుకాగా ఒక్క ఉరవకొండ మండలంలోనే తాగునీటి సమస్యల పరిష్కారానికి 21 కోట్ల రూపాయలు మంజూరు అయిందన్నారు. తాను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా ఉన్న సమయంలోనే పీఏబీఆర్ నుండి ఉరవకొండ నీళ్లు తీసుకువచ్చామన్నారు. ఆ నీటితోపాటు నింబగల్లు సీపీడబ్ల్యూ స్కీమ్ నీళ్లు ఇస్తున్నా ఉరవకొండ పట్టణంలో అనేక ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటికి శాశ్వత పరిష్కారం చూపడానికి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేసి ఎక్కడా తాగునీటికిఇబ్బందులు లేకుండా చేయడానికి 7 నుంచి 8వేల కోట్ల రూపాయల జేజేఎం నిధులు రాష్ట్రానికి తీసుకురాగలిగారన్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తి కాగానే అవసరమైన ఓహెచ్‌ఎస్‌ఆర్‌లు, పైప్‌లైన్లు వేయిస్తామన్నారు. నియోజకవర్గంలో మరో 20 నుండి 30 సంవత్సరాలపాటు ఎక్కడ తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చూస్తున్నామన్నారు. ఉరవకొండ పట్టణంలో మరో 5, 6 ఓహెచ్‌ఎస్‌ఆర్‌లు నిర్మించాలని అందుకు అంచనాలు రూపొందించాలని అధికారులకు సూచించడం జరిగిందని ఎమ్మెల్సీ తెలిపారు. అధికారులు మండల కేంద్రాలకే పరిమితం కాకుండ క్షేత్రస్థాయికి వెళ్లి ఎక్కడెక్కడ సమస్యలున్నాయో స్థానిక ప్రజలతో మాట్లాడి తెలుసుకోవాలని సూచించామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో రేణిమాకులపల్లి, జె.రాంపురం, దోనేకల్లు సర్పంచ్‌లు బోయ రామాంజినేయులు, తిరుపాలు, రాంబాబు, ఆమిద్యాల ఎంపీటీసీ దబ్బర వెంకటేష్ పాల్గొన్నారు.

సంక్షేమం పేదలకు జగన్ ఇస్తున్న వరం - ఎమ్మెల్యే

ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

అగళి, జనవరి 21 ప్రభాతవార్త

పేద ప్రజలకు జగన్ సంక్షేమ ఫలాలను అందిస్తున్నారని ఈ ప్రభుత్వం పేదలకు ఒక వరమని ఎమ్మెల్యే తిప్పేస్వామి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నందరాజనపల్లి గ్రామానికి ఎమ్మెల్యే హాజరై గడపగడపకు వెళ్లి జగన్ ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సంక్షేమాలను గురించి వివరించారు. ఒక ఇంటికి ఎంత సంక్షేమాన్ని అందిస్తున్నామని కరపత్రాలను ముద్రించి ఇస్తున్నారు. అమ్మఒడి, చేయూత, ఆసరా, చేదోడు, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన, ఇన్‌పుట్ సబ్సిడి, ఇన్సురెన్స్ లాంటివి పేద ప్రజలకు, రైతులకు జగన్ ప్రభుత్వం చేరవేస్తుందని తెలిపారు. ప్రజలు ఇంటి సమస్యను తీర్చాలని రేషన్ కార్డుల సమస్య తీర్చాలని, తాగునీటి ట్యాప్‌లువేయించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని, అక్కడికక్కడే చెప్పడం కొసమెరుపు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు గాయత్రి హేమంత్, కన్వీనర్ మహేంద్ర, తహశీల్దారు జీలాని, ఎంపిడిఓ శ్రీనివాసులు, ఎస్ఐ లావణ్య, ఎఎస్ఐ బషీర్, సీనియర్ వైకాపా నాయకులు తిప్పేస్వామి, సచివాలయాల మండల కన్వీనర్ శివన్న, సర్పంచులు నటరాజ్, శివకుమార్, రామకృష్ణప్ప, వెంకటస్వామి, ఎంపిటిసి సురేష్, లింగరాజు, నారాని, లెక్చరర్ హనుమంతరాయప్ప, గుండా తదితరులు పాల్గొన్నారు.

చైన్‌స్నాచింగ్ కేసులను ఛేదించిన తాడిపత్రి పోలీసులు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి డాక్టర్ పక్కీరప్ప

తాడిపత్రిఅర్బన్, జనవరి 21 ప్రభాతవార్త

చైన్‌స్నాచింగ్ కేసులను తాడిపత్రి పోలీసులు ఛేదించారు. పట్టణ పోలీసుస్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్‌పి డాక్టర్ పక్కీరప్ప మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో దొంగతనాలు ఎక్కువ కావడంతో డిఎస్‌పి విఎన్‌కె చైతన్య ఆధ్వర్యంలో పట్టణ సిఐ ఆనందరావు, ఎస్ఐ ధరణిబాబులు పోలీసులతో కలిసి చైన్‌స్నాచింగ్ దొంగలపై ప్రత్యేక నిఘా పెట్టారన్నారు. చైన్‌స్నాచింగ్ ఎలా జరుగుతున్నాయన్నవాటిపై పోలీసులు వారం రోజుల నుండి ప్రత్యేక ఆపరేషన్ చేపట్టారన్నారు. చాకచక్యంగా ఎట్టకేలకు నిందితులైన కంబదూరు మండలం వెంకటాంపల్లికి చెందిన మారుతిప్రసాద్, కంబదూరు మండలం వెంకటాంపల్లితాండాకు చెందిన ఎం.రామ్‌నాయక్‌లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి దాదాపు 6 లక్షల రూపాయల విలువచేసే 11.2తులాల బంగారంతో పాటు ఒక మోటర్‌సైకిల్ స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వీరిపై గతంలో కళ్యాణదుర్గం, అనంతపురం, రాప్తాడు, బికెసముద్రం పోలీసుస్టేషన్లలో నాలుగు కేసులు వున్నాయన్నారు. వీరికి మూడు నెలల జైలు శిక్ష పడిందని, బెయిల్‌పై విడుదల అయిన తరువాత వారు తిరిగి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు.

రికవరీ అయిన బంగారు ఆభరణాలను చూపుతున్న దృశ్యం

మున్ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చైన్‌స్నాచింగ్ కేసులు ఛేదించడం పట్ల డిఎస్‌పి విఎన్‌కె చైతన్య, సిఐ ఆనందరావు, ఎస్ఐ ధరణిబాబు, పోలీసులను ఎస్‌పి అభినందించారు.

కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రిలిమినరీ పరీక్షలు సజావుగా సాగేలా నిర్వహిద్దాం

- జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, జనవరి 21 ప్రభాతవార్త

కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రిలిమినరీ పరీక్షలు సజావుగా సాగేలా నిర్వహిద్దామని జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి పేర్కొన్నారు. శనివారం నోడల్ అధికారులు, రీజనల్ కోఆర్డినేటర్లు, పోలీసు అధికారులతో తన ఛాంబర్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాఎస్పీ ఎపిఎస్ఎల్ఆర్‌బి వారి నియమనిబంధనలపై దిశ నిర్దేశం చేశారు. ఆదివారం జరగనున్న కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణ ప్రక్రియ యావత్తు సజావుగా కొనసాగేలా సమిష్టిగా చర్యలు తీసుకుందామన్నారు. అనంతపురం, గుత్తి కేంద్రాలు మొత్తం 47 ఎగ్జామ్ సెంటర్లు, పరీక్షలకు హాజరు కానున్న ఉమ్మడి అనంతపురం జిల్లాలకు చెందిన 24,055 మంది హాజరు కానున్నారన్నారు. మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్, తదితర అక్రమాలకు తావు లేకుండా పటిష్ట చర్యలు తీసుకుందామన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు ఇ.నాగేంద్రుడు, ఎ.హనుమంతు, డిఎస్పీలు యు.నరసింగప్ప, ఎస్.మహబూబ్‌బాషా, సిఎం గంగయ్య, శ్రీనివాసులు, జెఎన్‌టియు ప్రిన్సిపాల్ సుజాత, గుత్తి గేట్స్ కళాశాల ప్రిన్సిపాల్ సిద్దేశ్వరరావు, ఎస్పీ సిసి ఆంజినేయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న కేంద్రమంత్రి

భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకుంటున్న కేంద్ర మంత్రి చౌహాన్

పుట్టపర్తిటౌన్, జనవరి 21, ప్రభాతవార్త

కేంద్ర టెలి కమ్యునికేషన్ శాఖ మంత్రి దేవాన్స్ చౌహాన్ శ్రీసత్యసాయి బాబా మహాస మాధిని దర్శించుకున్నారు. శుక్రవారం రాత్రి ప్రశాంతి నిలయంలోని శాంతిభవన్ అతిథి గృహంకు కేంద్ర మంత్రి విచ్చేయగా, ఆయన కు స్థానిక బిజెపి నాయకులు స్వాగతం పలికారు. శనివారం ఉదయం ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ సభా మండపంలో గల సత్యసాయి బాబా మహాసమాధిని కేంద్రమంత్రి చౌహాన్ జిల్లా స్థాయి నాయకులతో కలసి ప్రత్యేకంగా దర్శించుకున్నారు. శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, కేంద్ర మంత్రి చౌహాన్‌కు ప్రశాంతి నిలయంలో స్వాగతం పలికారు. అనంతరం సాయికుల్వంత్ సభామందిరంలో కేంద్ర మంత్రి రత్నాకర్‌తో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్, పుట్టపర్తి డిఎస్‌పి యశ్వంత్‌లు కేంద్ర మంత్రికి పుష్పగుచ్చాలు అందించిన ఘనంగా స్వాగతం పలికారు.

గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యేకు అపూర్వ స్పందన

సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

రొద్దం జనవరి 21 ప్రభాతవార్త

రొద్దం మండల పరిధిలోని ఎం. కొత్తపల్లి, మొపర్లపల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శంకర్‌నారాయణ హాజరు కాగా గ్రామంలోని ఎంపిటిసి వీరేష్, కార్యకర్తలు రాజేష్‌రెడ్డి గజమాలను సత్కరించి. బనా సంచాలు, డప్పులు వాయిద్యాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్‌నారాయణ గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తెస్తే వాటిని పరిష్కరించానికి కృషి చేస్తానన్నారు.సీయం జగన్ మోహన్‌రెడ్డి మూడున్న ఏళ్ల పాలన కాలంలో ప్రజల అభివృద్ధి కోసం అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్దిని ప్రజలకు బ్రోచర్ల ద్వారా వివరించారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమ కోసం సీయం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

అన్ని శాఖల సమన్వయంతోనే గృహ నిర్మాణంలో పురోగతి సాధించాలి

మొదటి పేజీ తరువాయి...పైకప్పు స్థాయి నుండి పూర్తి స్థాయికి తీసుకురావాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షించారు. గోరంట్ల మండలంలో 1351 ఇళు పూర్తి చేయాలని, 435 ఇళ్లు పునాది స్థాయిలోనివి, 401 ఇళ్లు గోడల స్థాయిలోనివి, 515 ఇళ్లు పైకప్పు స్థాయిలో వున్నవి మొత్తం ఇళ్లు ఉగాది నాటికి పూర్తి చేయాల్సి వుందని లేఅవుట్లలో మౌళిక సదుపాయాలపైన విద్యుత్ సదుపాయాన్ని వారంరోజుల్లో పూర్తి చేయాలని విద్యుత్ ఎఇని ఆదేశించారు. అదేవిధంగా మల్లాపల్లి, జీనవాండ్లపల్లి లేఅవుట్లకు వెళ్లాలంటే బస్సులు ఆపడంలేదని ఆటోలో ప్రయాణం చేయాలంటే వంద రూపాయలు చెల్లించాలని దయవుంచి మాకు బస్సులు జగనన్న కాలనీలో బస్టాఫ్ ఏర్పాటు చేయాలని లబ్దిదారులు కలెక్టర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖచ్చితంగా బస్సు సౌకర్యం కల్పిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రంగనాయకులు, హౌసింగ్ పిడి చంద్రమౌళి, డిఇ నాగరాజు, ఎఇ జగదీష్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌జెఇ ముజమిల్, హౌసింగ్ డిఇ, ఎంపిడిఓ రఘునాథగుప్తా, విద్యుత్‌శాఖ ఎఇ శ్రీనివాసులు, ఎపిఎం నారాయణ, జెడ్‌పటిసి జయరాంనాయక్, ఎంపిపి ప్రమీలమూర్తి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ ఏడాది నిరాడంబరంగా కే.శే.పరిటాల రవి వర్ధంతి కార్యక్రమం

మొదటి పేజీ తరువాయి...ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహజంచడం ఆనవాయితీగా వస్తోంది. అయితే కరోనా సమయం నుంచి ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిరాడంబరంగా వర్ధంతి నిర్వహిస్తున్నారు. ఈ సారి వర్ధంతి సమీపిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్‌లో మాజీ మంత్రి సునీత, పరిటాల శ్రీరామ్ కొందరు ముఖ్య నాయకులు, సన్నిహితులతో చర్చించారు. ఈ సారి కూడా వర్ధంతి కార్యక్రమాన్ని నిరాడంబరంగా నిర్వహించాలని అందరూ సూచించారు. వచ్చే ఏడాది పెద్ద ఎత్తున నిర్వహజద్దామని సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పరిటాల రవి అభిమానులు, టిడిపి శ్రేణులు తన ప్రాంతంలోనే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని సూచించారు. అభిమానులు, టిడిపి శ్రేణులు ఈ విషయాన్ని గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో జెఈఈ మెయిన్స్ ఆన్‌లైన్ మాదిరి పరీక్ష

మొదటి పేజీ తరువాయి...వివిధ కళాశాలల నుంచి దాదాపు 100 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారని, విద్యార్థుల శ్రేయస్సుకు వారి ఉన్నత ప్రగతికి సహకారం అందించడంలో పివికెకె కళాశాల ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని, ఇంటర్ విద్యార్థులకు తమ కెరీర్ పరంగా తలెత్తేటువంటి సందేహాల నివృత్తిని పివికెకెలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత హెల్ప్‌లైన్ కేంద్రాన్ని కూడా సంప్రదించవచ్చని తెలిపారు. జెఎస్‌కె ప్రజ్ఞ అకాడమి చైర్మన్ వెంకటేషులు మాట్లాడుతూ.. ఇప్పుడు దాదాపు అన్ని ప్రవేశ పరీక్షలు ఆన్‌లైన్ ద్వారానే నిర్వహిస్తున్నారని, గ్రామీణ విద్యార్థులకు కంప్యూటర్‌లో ముందుగా అభ్యాసం చెయ్యడానికి సదుపాయాలు తక్కువగా ఉన్నాయని, ఇలాంటి విద్యార్థులకు ఎలాంటి కొరతా లేకుండా శ్రీ బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ పల్లె కిషోర్, పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో మాదిరి పరీక్షలు నిర్వహించుకోవడానికి అనుమతి ఇచ్చారని, విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించుకున్నారని ఈ మాదిరి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిద్దార్థ్ మొదటి బహుమతిగా ల్యాప్‌టాప్‌ను, రెండవ బహుమతిగా ట్యాబ్‌ని భవ దీప్, మూడవ బహుమతిగా మొబైల్‌ను చరిత్‌రెడ్డి పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.రాఘవేంద్ర ప్రసాద్, ఏఓ మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొని జెఈఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

అధిక ఆదాయం కోసమే ఆంధ్ర వదిలి వెళ్తున్నారు

- అడిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పిస్తాం - రాబోయే రోజుల్లో రోజుకు లక్ష మందికి ఉపాధి
- ఉపాధిహామీ పనులను పరిశీలించిన డ్వామా పీడి

విలేకర్లతో మాట్లాడుతున్న పిడి వేణుగోపాల్‌రెడ్డి , ఉపాధి పనులను పరిశీలిస్తున్న పిడి వేణుగోపాల్‌రెడ్డి

గుమ్మఘట్ట, జనవరి 21 ప్రభాతవార్త

జిల్లాలోని ప్రతి మండలంలో ఉన్నటువంటి ప్రతి గ్రామంలో కూలీల వలసలను అరికట్టేందుకు ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం వేగవంతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం గుమ్మగట్ట మండలం గొనవాయి గ్రామంలోని క్యాటిల్‌పండ్ పనులను డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, ఏపిడి విజయ్ కుమార్, ఏపిఓ సురేష్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ.. కోరిన ప్రతి కుటుంబానికి జాబ్‌కార్డు అందించడం, కనీసం 100 రోజులపాటు రోజుకు 257 రూపాయల చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుంది. జిల్లాలోని 4.90లక్షల మంది కూలీలు పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఐదు ఎకరాల్లోపు ఉన్న చిన్న సన్నకారు రైతులకు సుమారు 4,500 ఎకరాల మేరకు చెట్లు నాటారు. చెట్లు పెద్దవి అయ్యే వరకు ఉపాధి హామీ పథకం ద్వారా సద్వినియోగం చేసుకున్నారు. జిల్లాలోని 2022-23 సంవత్సరంలో 90 లక్షల మ్యాండేజ్ ఇప్పటికే జనరేట్ చేయడం జరిగింది. 195 కోట్ల రూపాయలు కూలీల ఖాతాల్లో జమా చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కూలీలతో మాట్లాడుతూ.. రోజుకు 257 రూపాయల చొప్పున మీకు వేతనం లభిస్తుంది. ఉపాధిహామీ పథకం ద్వారా కుటుంబంతోపాటు సొంత గ్రామంలోనే ఉపాధిహామీ పథకం పనులను చేసుకుంటూ వలసలు వెల్లకుండా ఉండటానికి వీలు కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా ఏపిడి విజయ్‌కుమార్, ఏపిడి అసిస్టెంట్ దేవరాజు, ఏపిఓ సురేష్, ఈసి అంజన్‌కుమార్, టెక్నికల్ అసిస్టెట్లు దేవమ్మ, కృపాల్, సర్మాస్, సూపరింటెండెంట్ ఖలందర్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, కూలీలు ఎంపిటిసి గోవిందు, మాజీ సర్పంచు యల్లప్ప, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఊరిలోనే ఉపాధి : పిడి వేణుగోపాల్‌రెడ్డి : ఏ గ్రామంలో ఏ మండలంలోనైనా సరే వలసలు వెళ్లాల్సిన పని లేదు. ఉన్న ఊరిలోనే ఉపాధి సంవృద్ధిగా దొరుకుతుంది. ఇంతకు ముందు మండలంలోని డిమాండ్ కోరేవారు. ఇప్పుడు గ్రామ సచివాలయంలోనే కోరవచ్చన్నారు.

ఉపాది పని ఎంతో మేలు : సరస్వతి : మా సొంత గ్రామంలోనే రోజుకు 257 రూపాయలు ఉపాధి పని ద్వారా సంపాదిస్తున్నాను. ఈ ఉపాధి పని మా గ్రామంలో చాలా మంది ఉపయోగించుకుంటున్నారు. ఉపాధి ఉన్నందున మాకు చాలా ఆనందంగా ఉంది.

డబ్బులు సమయానికి వస్తున్నాయి : రాధమ్మ : ఉపాధి పని చేయడం ద్వారా మాకు సమయానికి పనికి దగ్గ డబ్బులు వస్తున్నాయి. మా పల్లెలో తోటి ఉపాధి కూలీలతోపాటు ఉపాధి పనులు చేయడం వల్ల చాలా సంతోషంగాఉంది.

రోజుకు 257 రూపాయలు సంపాదిస్తాను : రాధమ్మ : ఉపాధిహామీ పథకం పనుల ద్వారా చాలా ఉపయోగం ఉంది. మేమున్న సొంత గ్రామంలోనే కనీసం రోజుకు 257 రూపాయలు సంపాదించుకుంటున్నాం. ఈ ఉపాధిహామీ పనులను అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలి.

రాష్ట్రంలో సంక్షేమ విప్లవాన్ని అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్‌దే

అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

చిన్నారులతో ఆప్యాయంగా ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, జనవరి 21 ప్రభాతవార్త

రాష్ట్రంలో సంక్షేమ విప్లవాన్ని అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 42వ డివిజన్‌లో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుని ఆయా సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపడుతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మూడునరేళ్ల పాలనలోనే అర్హతే ప్రామాణికంగా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. వార్డు వాలెంటీర్, సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి పరిపాలనను ప్రజలకు చేరువ చేస్తున్నారన్నారు. ఒక పక్క అభివృద్ధి, మరోవైపు సంక్షేమానికి సమ ప్రాధాన్యతను ఇస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనతను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాధించారన్నారు. అనంతపురం నగరంలో గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.800 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ప్రజలకు మేలు చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలిగించే విధంగా కుట్రలు చేస్తున్నారన్నారు. ప్రజా మద్దతు ఉన్నంత కాలం ఆ కుట్రలన్నింటినీ తిప్పి కొడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు గౌస్‌బేగ్, శ్రీనివాసులు, శ్రీదేవి, గోవిందు, వైసీపీ నేతలు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, చింతా సోమశేఖర్‌రెడ్డి, కొర్రపాడు హుస్సేన్‌పీరా, విశ్వనాథ్‌రెడ్డి, మల్లెల వేణుగోపాల్, నాగరాజు, చంద్రశేఖర్ యాదవ్, జావిద్, జానీ, మహిళా నేతలు కృష్ణవేణి, భారతి పాల్గొన్నారు.

కర్నూలులోనే కెఆర్‌ఎంబి ఏర్పాటు చేయాలి

- ముఖ్యమంత్రి జగన్‌కు అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి

సిఎం జగన్‌కు రాసిన లేఖను ప్రదర్శిస్తున్న ఏవిఎస్ఎస్, జెఎసి నాయకులు

అనంతపురం, జనవరి 21 ప్రభాతవార్త బ్యూరో

కృష్ణానది యాజమాన్య బోర్డును రాయలసీమలోని కర్నూలులోనే ఏర్పాటు చేయాలని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి (ఏవిఎస్ఎస్) ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శనివారం అనంతపురంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో అభివృద్ధి వికేంద్రీకరణ సాధన జెఎసి నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రికి రాసిన లేఖను ఏవిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రస్తావించిన కృష్ణానది నీటి అంశాల నిర్వహణ కోసం కృష్ణానది యాజమాన్య బోర్డు కర్నూలులోనే ఏర్పాటు చేయడం సమంజసమన్నారు. గోదావరి కేంద్ర స్థానం విషయంలో తెలంగాణ రాష్ట్రం, కృష్ణనది బోర్డు ఏర్పాటు అంశానికి సంబంధించిన ఏపి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకునే హక్కును విభజన చట్టం కల్పించిందని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణానది యాజమాన్య బోర్డును ఏర్పాటు చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల రాయలసీమ వాసులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. విశాఖలో ఈ బోర్డు